19 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 22 అక్టోబర్ 2025 పేజీలు 8



# జూబ్లీహిల్స్ బీజేపీ నాయకులు లంకాల దీపక్ రెడ్డి నామినేషన్

- హైలమ్ కాలనీ, వెంకటగిరి శ్రీ శ్రీ విజయదుర్గ పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- హాజరైన కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి బీజేపీ అగ్రనాయకులు హాజరయ్యారు. యూసుఫ్‌గూడా డివిజన్‌లోని హైలమ్ కాలనీ, వెంకటగిరి శ్రీ శ్రీ విజయదుర్గ పోచమ్మ ఆలయం వద్ద నుంచి కార్యక్రమం ప్రారంభమైంది. యూసుఫ్‌గూడా బీజేపీ సీనియర్ నాయకుడు డి. లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ విజయదుర్గ పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైలమ్ కాలనీ నుంచి బీజేపీ పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ హాజరయ్యారు. అలాగే తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రముఖ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు మరియు ఇతర నాయకులు ు రఘునందన్, పాయల్ శంకర్, విశ్వేశ్ రెడ్డి, జి. మోహన్ రావు, ఎన్. గౌతమ్ రావు, వేముల అశోక్, వీరేందర్ గౌడ్, చింతల రామచంద్ర రెడ్డి తదితరులు జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డికు మద్దతుగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకటగిరి హైలమ్ కాలనీ నుండి ప్రారంభమైన యాత్ర వెంకటగిరి ఎక్స్ రోడ్, పూర్ణ టిఫిన్ సెంటర్, యూసుఫ్‌గూడా ఇండోర్ స్టేడియం, యూసుఫ్‌గూడా చెక్ పోస్ట్, యూసుఫ్‌గూడా బస్తీ మీదుగా కొనసాగి, చివరగా షేక్ పేట్ ఎంఆర్ఓ కార్యాలయం వద్ద నామినేషన్ దాఖలు చేశారు.












## భాను గ్లాసెస్‌లో దీపావళి సంబరాలు - ప్రత్యేక పూజలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్ జూబ్లీహిల్స్ వెంకటగిరి, హైలం కాలనీ లోని భాను స్టెయిన్ గ్లాస్ డిజైనింగ్ షాప్‌లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని, యూసఫ్ గూడ బీజేపీ సీనియర్ నాయకులు డి. లక్ష్మణ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, సిబ్బందికి మరియు కస్టమర్లకు బహుమతులు పంపిణీ చేశారు. షాప్‌లో వివిధ రకాల ఆధునిక గ్లాస్ డిజైన్ సర్వీసులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గ్లాస్ వార్డ్‌రోబ్స్, గ్లాస్ స్లైడింగ్ సిస్టమ్స్, ఆఫీస్ పార్టిషన్స్, ఫ్రేమ్ పార్టిషన్స్, ఓపెనబుల్ షట్టర్స్, షవర్ క్యూబికల్స్, గ్లాస్ ఫసాడ్, కానోపీ %ు% పెర్గోలా సిస్టమ్స్, రైలింగ్ సిస్టమ్స్, స్మార్ట్ మిర్రర్స్, పూజా కార్యక్రమంలో షాప్ సిబ్బంది, స్థానిక కస్టమర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల విశ్వాసమే తమ బలమని, మరింత నాణ్యతతో సేవలను అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు భాను స్టెయిన్ గ్లాస్ డిజైనింగ్, 8-3-229/డి/89/2, రోడ్ నం.11, జూబ్లీహిల్స్, హైదరాబాద్ %-% 45, 040-65885098 సంప్రదించవచ్చు అన్నారు.

## ప్రజా సేవకుడు ఎమ్మెల్యే వివేకానంద్ : మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈనాటి రాజకీయాల్లో ఒక నూతన ఒరవడిని సృష్టిస్తున్న మంచి వ్యక్తిత్వం గల నాయకుడు, నియోజకవర్గంలో సామాన్యుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేసే నిజమైన ప్రజా సేవకుడు ఎమ్మెల్యే వివేకానంద్ అని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద జన్మదినోత్సవం సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ప్రజాప్రతినిధులుతో కలిసి ప్రగతి నగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కేపీ వివేకానందకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత, బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను పరిష్కారం చేసే దిశ గా అడుగులు వేసే వ్యక్తి నవీన్ యాదవ్

**-నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ మల్లు రవి - యూసుఫ్ గూడ జవహర్‌నగర్‌లో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం**





జూబ్లీహిల్స్. మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్‌గూడా డివిజన్ జవహర్‌నగర్‌లో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ మల్లు రవి, శ్రీకాకుళం జిల్లా అరకు మాజీ ఎమ్మెల్యే గంగాధర్ స్వామి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, రహిమత్ నగర్ కార్పొరేటర్ సి .ఎన్ రెడ్డి హాజరయ్యారు. నవీన్ యాదవ్ గెలిచాక మరిచిపోయే రకం కాదని, నిత్యం ప్రజల వెంట ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుని సమస్యను పరిష్కారం చేసే దిశ గా అడుగులు వేసే వ్యక్తి అని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు ఈ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక వంటివారు. మీ సమస్యలు, మీ కష్టాలు మాకు తెలుసు. ప్రతి కార్మిక కుటుంబానికి అండగా ఉంటాం.. ప్రతి ఒక్కరికీ లేబర్ కార్డులు అందేలా చూస్తాం.. ఇకపై ఎవ్వరూ బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల మోసపూరిత హామీలకు మోసపోవద్దు. ప్రజల సంక్షేమం కోరుకునే కాంగ్రెస్ పార్టీనే మీకు భవిష్యత్తుకు భరోసా. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణను అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. భవన కార్మిక సంఘాల వారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలుపుతూ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.

# బస్తీ దావఖానాల్లో కనీస వసతులు శూన్యం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన బస్తీ ధావఖానాలకు నేడు గ్రహణం పట్టిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాజ్యసభ ఎంపీ, రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత తో కలిసి యూసఫ్ గూడ బస్తీలోని బస్తీ ధావఖానాను సందర్శించారు. బస్తీ ధావఖానాల్లో రోగుల కోసం ఏర్పాటుచేసిన కనీస వసతులను వారు డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఇచ్చే మందులను చూసి ఎక్స్పైరీ డేట్ దగ్గరగా వస్తున్న మందులను ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిణీ చేసిన మందులనే ఇప్పటివరకు బస్తీ దావకానాల్లో రోగులకు అందిస్తున్నారన్నారు. నూతన మందులను ఆసుపత్రులకు పంపలేని దుర్మార్గపు ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. బస్తి ధావఖానాలను అధ్వానంగా తయారు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. బస్తీ ధావఖానాల్లో పేషంట్ల పేర్లు రాసే పుస్తకాలు మాజీ సీఎం కెసిఆర్ హయాంలో ఇచ్చినవేనన్నారు. నూతన సామాగ్రిని బస్తీ ధావఖానాలకు పంపించలేని, పంపిణీ చేయలేని హీనస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు. కేసీఆర్ హయాంలో బస్తీ దావకానాల్లో 1030 టెస్టులు చేసేవారున్నారు. నేడు ఒక్క టెస్ట్ చేసే పరిస్థితి బస్తీ దావఖానాలో లేదన్నారు. టెస్ట్ చేసే సామగ్రి, సీజర్లు తుప్పు పట్టిపోయాయన్నారు. గోపీనాథ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే హైడ్రాకు లైసెన్స్ ఇచ్చినట్లేనన్నారు. బస్తి ధావఖానాలను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి బాగు చేయాలని చేతులెత్తి వేడుకుంటున్నానన్నారు. నేడు గోపీనాథ్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. వారి కుటుంబాన్ని ఆదరించాల్సిన సమయం నేడు వచ్చిందన్నారు, ప్రతి ఒక్కరూ మాగంటి కుటుంబానికి అండగా ఉండి మాగంటి సునితమ్మ గారిని గెలిపించుకుందామన్నారు.



# అత్యధిక గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన శివాలి

**మరో రెండు సరికొత్త రికార్డులు - 21 గిన్నిస్ రికార్డులతో మరో రికార్డు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, 2016-2020 బ్యాచ్ సీఎస్ఈ), ఆమె తల్లిదండ్రులు కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి ప్రదర్శన చేసి రెండు సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించారు. ఈ తాజా విజయంతో, శివాలి మొత్తం 21 గిన్నిస్ వరల్డ్ రికార్డులకు చేరుకుని, మనదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ రికార్డులు కలిగి ఉన్న వ్యక్తిగా ఆమె నిలిచింది. గతంలో శివాలి 19 గిన్నిస్ రికార్డులు సాధించిన విషయం విదితమే. వాటిలో 1,251 చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, 7,011 క్విల్డ్ పువ్వులు, 2,111 పేపర్ క్విల్డ్ బొమ్మలు, 3,501 ఓరిగామి తిమింగలాలు, 2,100 పెంగ్విన్లు, 6,132 సిట్రస్ పండ్లు, 6,001 తిమింగలాలు, 2,500 పెంగ్విన్లు, 1,993 మాపుల్ ఆకులు, 6,500 గబ్బిలాలు, 5,500 కార్లు, 3,400 డైనోసార్లు, 1,900 కుక్కలు, 3,400 నెమళ్ళు, 3,200 పందులు, 4,400 చొక్కాలు, 2,200 క్విల్డ్ బొమ్మలు, 3,200 సీల్స్, 3,400 రిబ్బన్ టైలు ఉన్నాయి. ఇవేగాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, నాలుగు యూనిక్ వరల్డ్ రికార్డులను కూడా శివాలి సాధించి, తన అసమానమైన సృజనాత్మకత, పట్టుదల, కళ పట్ల మక్కువను ప్రదర్శిస్తోంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు శివాలి అసాధారణ విజయాలను ప్రశంసించి, అభినందనలు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, R.R. DSIT. AT : HAYATHNAGAR**
O.S. No. 799 of 2025
Between:-
DASIKA SRINIVAS & Others ... Plaintiffs
And
1. The Tahsildar, Hayathnagar (M) R.R. District.
2. All Concerned ...Defendants
To,
All Concerned ... Defendants No.2
Please take notice that the above named Plaintiffs filed a suit for Declaration to declare the Plaintiffs are Legal Heirs of Late DASIKA RAMA RAO and the same is stand posted to 31-10-2025, if any body having any objection in the above suit, appear at 10:30 A.M., before this Hon'ble Court in person or by the advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the Law.
// By order of the Hon'ble Court //
**T. SOMESHWR,** Advocate
Off: 16-2-741/B/47, Asmanghadh, T.V. Tower, Malakpet, Hyderabad, Telangana - 500036.
Mobile No: 9848026284

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT AT L.B.NAGAR**
OS. NO. 744 Of 2025
Between
1. BURRA ANUSHA W/o. Late Burra Dasharath Goud, Aged about 30yrs., Occ:House wife., 2. BURRA SRI CHETHAN S/o. Late Burra Dasharath Goud, Aged about 11yrs.,Occ:Student. 3. BURRA CHANIKYA GOUD S/o. Late Burra Dasharath Goud, Aged about 9yrs.,Occ:Student No.2 and 3 are rep/by their natural mother, Burra Anusha W/o. Late Burra Dasharath Goud, All are R/o. H.No.5-47, Nadergul village, Balapur mandal,Ranga Reddy District 501510 ....PLAINTIFFS
AND
1. Tahasildar, Balapur mandal, Badangpet village,Ranga Reddy District. 2. Bollagoni Venkatesh, S/o. B.Somulu, Aged about 49 yrs.,occ:Business, R/o. H.No. 109/!, Srinilaya township, Badangpet Balapur mandal, R.R.District -500058
3. All Concerned ....DEFENDANTS
To
All Concerned
NOTICE
Please take notice that the above plaintiffs filed above case for declare them as legal heirs of Late Burra Dasharath Goud and the said case is posted to 24.10.-2025 for your appearance and filing counter before the Hon'ble Prl. Junior Civil Judge R.R.District At L.B.Nagar Date 24-10-2025 at 10-30 A.M. either in person or through an advocate , in case if you fail to appear before the above Hon'ble Court on the said date and time ,the matter will be heard exparty
SCHEDULE OF PROPERTY
All that the plot bearing plot no. 59 North part, in Survey number 182, 185, 189,190 and 191 admeasuring 128 Sq.yds., situated at Nadergul village ,Balapur Mandal, (previously saroornagar mandal) Ranga Reddy District and bounded by:North : Plot No.66, South: Plot No 59 South part, East: 20' Wide Road, West : Plot No. 60
//BY ORDER OF THE COURT//
By: **G.Ramashankar Farhana Shaik P.Harika,** Advocates
12-1/5,Teegala Ram Reddy Colony
Badangpet (v),Saroornagar(m)
R.R.District-058. Cell: 7032251997

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM VII METROPLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT : HAYATHNAGAR**
O.S.No. 873 of 2025
Between:-
Smt P.Balamani and Others ..Plaintiffs
And
1. The Tahasildar, Abdullapurmet
2. All Concerned ..Defendants
To
D-2 ALL CONCERNED
Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs and Successors of Padamati @ Palamati Sathi Reddy, S/o. Veera Reddy, who died on 02-05-2024 and the suit is stands posted to 03/11/2025. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 03/11/2025at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
(BY ORDER OF COURT)
Sd/- M/s.**K.Raja Reddy, A.V.Sujith Kumar,**
Advocates, Hyd.
Counsel for the Plaintiffs

# హెచ్ఎండిఏ అద్భుతమైన సేవలు, అనూహ్యమైన ప్రగతి

▶▶ వేగవంతంగా బిల్డింగ్, లేఔట్ ల అనుమతులు ▶▶ రికార్డు స్థాయిలో రూ.1225 కోట్ల ఆదాయం ▶▶ గత ఏడాది తో పోలిస్తే 137 శాతం పెరిగిన అనుమతులు ▶▶ ఈ ఏడాది మొదటి 9 నెలలలోనే 88 లక్షల చ.మే కు పైగా బిల్ట్ అప్ ఏరియాకి అనుమతి ▶▶ ఫైళ్ళ పరిష్కారానికి నిరంతర పర్యవేక్షణ




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నగరం నలుమూలల విస్తృత అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న హెచ్ఎండిఏ అనూహ్యమైన ప్రగతి సాధిస్తూ, వేగవంతమైన పనితీరుతో ముందూ దూసుకుపోతోంది. గౌరవనీయ ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి  దార్శనికతకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) భవనాలు, బహుళ అంతస్తుల భవనాలు, ఇళ్ల లేఔట్ లు, విల్లా లేఔట్ ల అనుమతులలో గణనీయమైన ఫలితాలు సాధిస్తోంది. గత సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలలలోనే అనుమతుల మంజూరు విషయంలో కానీ, ఆదాయం విషయంలో కానీ అద్భుతమైన పనితీరును ప్రదర్శించి ప్రజల మన్ననలు అందుకుంటోంది.

హెచ్ఎండిఏ ప్రస్థానంలో ప్రధానమైన అంశం నిర్దిష్ట కాలపరిమితిలో దరఖాస్తుల పరిష్కారం. ఈ ఏడాది దీనిలో గొప్ప ప్రగతిని సాధించింది. 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు మాత్రమే చూస్తే మొత్తం ఈ తొమ్మిది నెలల్లో 5,499 దరఖాస్తులు వస్తే 6,079 దరఖాస్తులు పరిష్కరించడం జరిగింది. ఇది 2024లోని మొదటి తొమ్మిది నెలల తో పోలిస్తే 49 శాతం, 2023 తో పోలిస్తే 36 శాతం అధికం. భవన అనుమతుల కోసం మొత్తం 2,961 దరఖాస్తులు వచ్చాయి. వీటి సంఖ్య 2024తో పోలిస్తే 18 శాతం, 2023తో పోలిస్తే 8 శాతం పెరిగాయి. వాటిలో 2,904 పరిష్కారం అయ్యాయి. అంటే 98 శాతానికి పైగా పరిష్కారం అయ్యాయి. (2024తో పోలిస్తే 47 శాతం, 2023తో పోలిస్తే 26 శాతం బిల్డింగ్ అనుమతులు పెరిగాయి). మొత్తం ఈ దరఖాస్తుల ద్వారా 88.15 లక్షల చదరపు మీటర్లకు పైగా బిల్ట్ అప్ ఏరియాకు అనుమతులు ఇవ్వడం జరిగింది.


హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఐఏఎస్

2025లో, హెచ్ఎండిఏ మొత్తం 3,677 కొత్త దరఖాస్తులను స్వీకరించిందని వీటిలో బహుళ అంతస్తుల భవనాల (ఎంఎస్బి) అనుమతులు, ఓపెన్ ప్లాట్లతో లేఅవుట్, గృహాలతో లేఅవుట్ మరియు భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. వాటిలో 2,887 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసి 79 శాతం ఆమోద రేటును సాధించమని ఆయన వివరించారు. 2024లో 3,209 కొత్త దరఖాస్తులలో 1,216 అనుమతులు ఇచ్చి 38 శాతం ఆమోదం రేటు సాధించమని అన్నారు. 2023లో కొత్త దరఖాస్తులకు అనుమతులను ఇవ్వడంలో 58 శాతం ఆమోద రేటు నమోదయ్యిందని ఆయన చెప్పారు. 2023 ముందు కన్నా ఇప్పుడు అనుమతులు మంజూరు చేయడంలో గణనీయమైన వేగాన్ని సాధించామని తెలిపారు. నిర్మాణదారులకు, ప్రజలకు తమ సంస్థ ఒక నమ్మకాన్ని కలిగించడంతో వారిలో సానుకూల స్పందన వస్తోందని ఆయన తెలిపారు.

నిర్దిష్ట కాలపరిమితిలో వివిధ భవనాలు, లేఔట్ లు, లేఔట్ గృహాలు, బహుళ అంతస్తుల భవనాలకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో కూడా హెచ్ఎండిఏ ఉన్నత ఫలితాలను సాధించిందని శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడించారు. 2025 జనవరి నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో మొత్తం 6,079 ఫైళ్ళు పరిష్కారం అయ్యాయని, ఇది 2024తో పోలిస్తే 49 శాతం. మరియు 2023తో పోలిస్తే 36 శాతం అధికం అని ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు హెచ్ఎండీఏ నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఇది పౌరులు, నిర్మాణదారులు మరియు పెట్టుబడిదారుల కోసం విశ్వసనీయమైన వాతావరణాన్ని ఏర్పరుస్తోందని ఆయన తెలిపారు.

పటిష్టమైన పర్యవేక్షణ -జవాబుదారీతనం: మొత్తం ఈ విజయగాథ లో కీలకమైనది ఫైళ్ళను త్వరితగతిన పరిష్కరించడంలో ఒక పద్ధతి ప్రకారం నిర్వహిస్తున్న విధానం. ఎప్పటికప్పుడు పరిశీలన, ఇందుకు సంబంధించి ప్రతి అధికారిని జవాబుదారీ చేయడం, కమిషనర్ స్థాయిలో రోజువారీ వాటిని సమీక్షించడం దీనిలో ముఖ్యమైన అంశాలు. మొత్తం పెండింగ్ ఫైళ్ళను ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రకారం విభజించి వాటిని పరిశీలించే యంత్రాంగాన్ని అభివృద్ధి చేశారు. 60 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, 30 నుండి 60 రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు. 30 రోజుల లోపు పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, వారం రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు గా మొత్తం ఫైళ్ళను విభజించుకుని, ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే విధానాన్ని అమలు చేస్తోంది హెచ్ఎండిఏ. ఇది మంచి ఫలితాలను ఇస్తోందని కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. మొత్తం దరఖాస్తుల రావడం, వాటిని పరిష్కరించడం తమ పని విధానంలో చాలా ముఖ్యంగా భావిస్తున్నామని, అందుకే మంచి ఫలితాలు సాధించగలిగామని ఆయన వెల్లడించారు.

2023 ముందు నాటి పరిస్థితులతో పోలిస్తే, హెచ్ఎండిఏ లో పని వేగం పెరగడంతో పాటు, తక్కువ సమయంలో దరఖాస్తులను పరిష్కరించడం, ప్రతి దరఖాస్తుకు తగిన ప్రతిస్పందన ఇచ్చేలా చూడడం, సరైన సమాచారాన్ని తగు రీతిలో పంచుకోవడం వంటి చర్యలు హెచ్ఎండిఏ పట్ల ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచిందని శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు.

హెచ్ఎండిఏ లో 30 రోజులకు మించి పెండింగ్లో ఉన్న ఫైళ్లను కఠినమైన మానిటరింగ్ , నిరంతర ఫాలో-అప్ ద్వారా 2 శాతం లోపు తగ్గించగలిగామని, పూర్తిగా పెండింగ్ లేకుండా చేయడానికి మరిన్ని ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు.

అసాధారణ ఆదాయ వృద్ధి :

పట్టణాభివృద్ధికి ఆర్థిక పరిపుష్టి ఈ సంస్కరణల వల్ల ఆర్థికంగా కూడా చాలా సానుకూల ధోరణి కనిపిస్తుంది. 20-నుండి సెప్టెంబర్ వరకు 9 నెలల్లో పర్మిట్ ఫీజు వసూళ్లు రూ.1,225 కోట్లకు 2024తో పోలిస్తే 245% (రూ.355 కోట్లు) మరియు 2023తో పోలిస్తే 82% (రూ గణనీయంగా ఎక్కువ. 2025లో నెలవారీ ఆదాయం 2024 మరియు 2023 నెలల  సంబంధిత నెలల్లో నెలవారీ ఆదాయం కంటే ఎక్కువగా ఉంది. 2025 సెప్టెంబర్లో మాత్రమే ఆదాయ వసూళ్లు రూ.132 కోట్లు, ఇది సెప్టెంబర్ 2024 నుండి 263% పెరుగుదల. ఇది మౌలిక సదుపాయాలు పెంచడంతో పాటు, వనరుల సమీకరణ, మెరుగైన ప్రజా సేవలకు అద్దం పడుతుంది.

2025 మొదటి తొమ్మిది నెలలు బహుళ అంతస్తుల భవనాల అనుమతుల పరంగా చూస్తే అసాధారణమైన ప్రగతి సాధించమని మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ స్పష్టం చేశారు. ఈ కాలంలో తమ మొత్తం 77 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామని, వీటి ద్వారా 78.71 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలకు అనుమతి లభించగా, రూ.514 కోట్ల ఆదాయాన్ని రికార్డు స్థాయిలో సాధించగలిగామని చెప్పారు. ఇదే కాలంలో 2023లో కేవలం 55 దరఖాస్తులు మాత్రమే మంజూరయ్యాయి. అప్పుడు నిర్మాణ విస్తీర్ణం 37.03 లక్షల చదరపు మీటర్లు కాగా, ఆదాయం రూ.215 కోట్లుగా నమోదైంది. ఈ ఏడాది వృద్ధి గణనీయమైనదిగా నిలిచిందని



ఆయన వెల్లడించారు.

హైదరాబాద్ నగర విస్తరణలో భాగంగా, గండిపేట్ మండల పరిధిలోని కొన్ని కీలక ప్రాంతాల్లో హెచ్ఎండిఏ ఇటీవల భారీ మల్టీ-స్టోరిడ్ నిర్మాణాలకు ఇటీవల కాలంలో కొన్ని అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులు నగర రూపురేఖలను మరచేలా కీలకంగా నిలుస్తున్నాయి. వాటిలో ఉదాహరణగా కొన్ని చూస్తే..

కొకాపేట్ గ్రామంలో 2.17 ఎకరాల విస్తీర్ణంలో ఒక బ్లాక్ నిర్మాణానికి అనుమతి లభించింది. ఇది 5 సెల్లార్లు ం గ్రౌండ్ ం 63 అంతస్తులు కలిగి ఉంటుంది. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 15,45,994 చదరపు అడుగులు, యూనిట్లు: 362.

అదే కొకాపేట్లో మరో ప్రాజెక్ట్ 7.71 ఎకరాలు, 5 బ్లాకులు, ప్రతి బ్లాక్ 4 సెల్లార్లు ం గ్రౌండ్ ం 56 అంతస్తులు. నిర్మాణ విస్తీర్ణం 55,44,206 చదరపు అడుగులు, : 656.

బండ్లగూడ జాగీర్ గ్రామంలో 3.22 ఎకరాల ప్రాజెక్టలో 2 బ్లాకులు, 3 సెల్లార్లు ం స్టిల్ట్ ం 30 అంతస్తులు, నిర్మాణ విస్తీర్ణం 15,03,090 చదరపు అడుగులు, యూనిట్లు: 446.

అదే బండ్లగూడ జాగీర్లో 2.34 ఎకరాల ప్రాజెక్ట్, బ్లాక్, 2 సెల్లార్లు ం 5 పొడియం ం 47 అంతస్తులు, నిర్మాణ విస్తీర్ణం 13,51,476 చదరపు అడుగులు. యూనిట్లు: 344.

కొకాపేట్లో మరో ప్రధాన ప్రాజెక్ట్ 9.71 ఎకరాలు, 3 బ్లాకులు- ఇందులో 2 రెసిడెన్షియల్ బ్లాకులు (5 సెల్లార్లు ం గ్రౌండ్ ం 57 అంతస్తులు) మరియు 1 కమర్షియల్ బ్లాక్ (5 సెల్లార్లు ం గ్రౌండ్ ం 49 అంతస్తులు) ఉన్నాయి. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 66,03,556 చదరపు అడుగులు, యూనిట్లు: 594.

ఈ ప్రాజెక్టులు హైదరాబాద్ నగరానికి కొత్త ఆకృతి, ఆధునికత, మరియు ఆకాశాన్ని తాకే నిర్మాణ శైలిని అందిస్తున్నాయి.

అనుమతులు మరియు ఆదాయ పరంగా గత రెండు సంవత్సరాల్లో హెచ్ఎండిఏ ప్రగతి రెట్టింపు స్థాయికి చేరింది. ఇది పెరుగుతున్న డిమాండ్ను, హెచ్ఎండిఏ పారదర్శక విధానాలపై ప్రజల విశ్వాసాన్ని, అభివృద్ధి ప్రాజెక్టుల క్లియరెన్స్లో ఉన్న వేగాన్ని ప్రతిబింబిస్తుంది:

ఓపెన్ ప్లాట్లకు మంజూరైన లేఅవుట్ అనుమతులు 2,862 ఎకరాలను కవర్ చేశాయి (2024తో పోల్చితే 512% వృద్ధి), హౌసింగ్తో కూడిన లేఅవుట్లు 38.24 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని చేరాయి (20245 పోల్చితే 186% వృద్ధి) లి బిల్డింగ్ అనుమతుల ద్వారా 88.15 లక్షల చదరపు మీటర్ల అభివృద్ధికి ఆమోదం లభించింది (20245 3 ం239%బీ 20235 3 ం87%)

ఈ అసాధారణ ఆదాయ వనరులు హైదరాబాద్ నగర ప్రణాళికకు ప్రాణాధారంగా నిలుస్తోంది%-% రోడ్లు, ప్రజా సౌకర్యాలు, పచ్చదన ప్రదేశాలకు ఇది కొత్త శక్తినిస్తుంది.

హెచ్ఎండిఏ వేగవంతమైన పురోగతి వెనుక గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి  స్పష్టమైన దార్శనికత, ప్రోత్సాహకరమైన మద్దతు, అధికారుల అహర్నిశ శ్రమ ఉందని మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ పేర్కొన్నారు. పారదర్శకత, బాధ్యత, నిబద్ధత ప్రతి అధికారిని అంచనాలకు మించి పనిచేయడానికి ప్రేరేపించింది. ఈ విధంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ పురోగతికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

# నవీన్ యాదవ్‌కి మద్దతుగా షేక్ పేట ఎంఐఎం సమావేశం

## -షేక్ పేట మారుతి నగర్ కాలనీ ప్రైమరీ యూనిట్ అధ్యక్షులు బోయమాన వంశీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహణ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతు ప్రకటించడం తో జూబ్లీహిల్స్ ఎంఐఎం శ్రేణులు నవీన్ యాదవ్ కి మద్దతుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముందుగా షేక్ పేట మారుతి నగర్ కాలనీ ప్రైమరీ యూనిట్ అధ్యక్షులు బోయమాన వంశీ కృష్ణ ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశం లో ముఖ్య అతిథిగా షేక్ పేట కార్పొరేటర్ మహమద్ రషీద్ ఫరజుద్దీన్, షేక్ పేట ఇంచార్జ్ రహమతుల్లా తయ్యబ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మొదలగు నాయకులు కార్యకర్తలకు ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. నవీన్ యాదవ్ కి ఎందుకు ఓటు వెయ్యాలి? నవీన్ యాదవ్ వలన ఉపయోగం ఏంటి నవీన్ యాదవ్ ఎలాంటి పని చేస్తారు అన్న విషయాలు ప్రజలకు తెలియజేశారు. సేవ గుణం కలిగి విద్యావంతులు అయినా నవీన్ యాదవ్ శాసనసభ్యులు అయితే సమస్యలు పరిష్కరించి, బస్తీలు అభివృద్ధి



జరుగుతాయని, యువత కు ఉద్యోగం, మహిళలకు అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళ్తారని, నవీన్ యాదవ్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# దీపావళి సందర్భంగా వరుణ్ డెవలపర్స్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు

▶▶ పాల్గొన్న ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కొలిశెట్టి సంజయ్‌కుమార్ ▶▶ శాలువాలతో సత్కరించిన సిఎండి డా. రమేష్ నాయుడు







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని వరుణ్ డెవలపర్స్ కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. వనస్థలిపురంలోని కార్యాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో సిఎండి డా. రమేష్ నాయుడు ఆహ్వానం మేరకు పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, సంజయ్‌కుమార్ ల ను సత్కరించిన సిఎండి రమేష్ నాయుడు వారి చేతుల మీదుగా మార్కెటింగ్ డైరెక్టర్లు, సిబ్బందికి దీపావళి కానుకలను అందజే శారు. అనంతరం వారు మాట్లాడుతూ నమ్మకంతో కూడిన వ్యాపారం సాగిస్తు సంస్థలో పని చేసే సిబ్బందిని కుటుంబ సభ్యులుగా చూసుకుంటు పండుగ సందర్భంగా వారికి కానుకలు అందజేయడం హర్షణీయమన్నారు. వ్యాపార రంగంలో మంచి సేవలు అందిస్తు అవార్డులు అందుకున్న వరుణ్ డెవలపర్స్ సెఎండి డా. రమేష్ నాయుడు పేద, మధ్య తరగతి వర్గాల సొంతింటి కళను నెరవేర్చేందుకు ముందుకు సాగడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సుమలత, వరుణ్‌నాయుడు, మార్కెటింగ్ డైరెక్టర్స్ సంధ్య, వెంకటేష్, బాలకృష్ణ, కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిల భారత విశ్వకర్మ మహాసభ కాప్రా మండల్ నూతన కమిటీ ఎన్నిక

నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ కాప్రా మండల నూత న కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం నియామక పత్రాలు అందజేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా గురుమంచి వేణుగోపాల్‌చారి, మహిళా అధ్యక్షురాలుగా పబ్బోజు శోభారాణి, ప్రధాన కార్యదర్శిగా కానోజు రాధికా, కోశాధికారిగా ఉప్రోజు చందన, ఉపాధ్యక్షురాలుగా జెక్కోజు కళావతి, ఉపాధ్యక్షులు పాములపర్తి దశరథచారిలు నియమితులయ్యారు. నూతనంగా నియమితులయిన కమిటి సభ్యులు విశ్వకర్మల అభ్యున్నతి, సంక్షేమం కోసం ముందుకు సాగాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి విశ్వకర్మకు అందే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా జగన్నాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉప్రోజు వరలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గురుమంచి వేణుగోపాల్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత ఎమ్మెల్యే వివేకానంద : శ్రీనివాస్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : జన హృదయ నేత, నేత ఎమ్మెల్యే వివేకానంద జన్మదిన వేడుకలు మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు మధ్య కోలాహలంగా జరిగాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తల, అభిమానుల, శ్రేయోభిలాషులు అభినందలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలు కప్పి బర్తుడే విషెస్ తెలిపారు. దీంతో ఎమ్మెల్యే స్వగృహం వద్ద సందడి నెలకొన్నది. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పుట్టినరోజు సందర్భంగా వారి నివాసం వద్ద వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డికి మాట్లాడుతూ నిరుపేదలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నేనున్నానంటూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల మన్ననలు చూరగొంటున్న నాయకుడు ఎమ్మెల్యే వివేకనందని తెలిపారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయరంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# చీకటిపై వెలుగు విజయమే దీపావళి పండుగ

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : చీకటిపై వెలుగు విజయమే దీపావళి పండుగ అని,దుష్టశక్తుల్ని పారద్రోలి కొత్త జీవితానికి స్వాగతం పలికే వెలుగుల రోజు దీపావళి అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రజలందరికీ దీపాలు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాలలో కొత్త వెలుగు నింపుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# టిపిసిసి అధ్యక్షునికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని నర్సారెడ్డి భూపతి రెడ్డి కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తో కలిసి మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ప్రజలకు కూడా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశ భక్తి గీతాల ఆలాపన..!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : దేశభక్తి గీతాల ఆలాపన వల్ల ఏకత్వ భావన , జాతీయత పెంపొందుతాయి అటువంటి ప్రయత్నం చేస్తున్న భారత వికాస పరిషత్ సేవలు ప్రశంసనీయం అని విశ్రాంత ఐపిఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ అన్నారు భారత వికాస పరిషత్ తెలంగాణా ప్రాంతం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి జాతీయబృందగాన పోటీల ప్రారంభసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ప్రాంత్ అధ్యక్షుడు శ్రీ నాగ శేఖర్ గుప్తా అధ్యక్షత వహించారు లిటిల్ మ్యుజీషియన్స్ అకాడమీ అధ్యక్షుడు ప్రముఖ గాయకుడు డా కే రామాచారి విశిష్ట అతిథి గా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు జల్వేందరరావు బి వీ పీ పూర్వాధ్యక్షులు,కె ఎస్ ఆర్ ప్రసాద్ సంయోజకులు సాధన నరసింహాచార్య సమన్వయకర్త సదాశివ రెడ్డి కార్యదర్శి శివరామకృష్ణ జనరల్ సెక్రటరీ ఇ డి నాగరాజు గార్లు పాల్గొన్నారు 16 శాఖల నుంచి ఎంపికైన టీమ్స్ హిందీ సంస్కృతం ప్రాంతీయ భాషా, జానపద గీతాలను ఆలపించారు బహుమతి ప్రదానం ఉత్సవానికి ప్రముఖ గాయకుడు టి శరత్ చంద్ర (అపర ఘంటసాల) ముఖ్య అతిథిగా బి వీపీ ఉపాధ్యక్షుడు ఫణి కుమార్ అధ్యక్షతన సీనియర్ సభ్యులు హరిప్రసాద్ ,అశోక్ , యోగా నంద్ ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు భావ. రాగి తాళ సమన్వయమే బృందగానమనీ భావాన్ని అవగాహన చేసుకొని పాడాలని వక్తలు పేర్కొన్నారు స్థానిక శాఖలతోబిటు మహబూబ్ నగర్ జడ్చర్ల వరంగల్ మహబూబాబాద్ తదితర జిల్లా ల నుండి విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం విజేత లకు బహుమతి ప్రదానం చేశారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం – వనస్థలిపురం

## భక్త సమాజం వారిచే 22 నుంచి ప్రవచన సప్తాహమ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకార్తీక మాసం పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం – పంచుముఖ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో శారదానగర్‌లోని పంచముఖ శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో ఈనెల 22వ తేదీ నుంచి ప్రవచనా సప్తాహమ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె. మూర్తి తెలిపారు. ఈనెల 22 వ తేదీ నుంచి 28 నుంచి ప్రతి రోజు సాయంత్రం 7గంటల నుంచి 8 గంటల వరకు జరిగే ఈ ప్రవచనా సప్తాహమ్ కార్యక్రమంలో భక్తులు, కాలనీ వాసులు పాల్గొని శ్రీ పార్వతి పరమేశ్వరుల కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఘనంగా గోపూజా కార్యక్రమం







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః అమావాస్య , దీపావళి పర్వదినోత్సవాన్ని కూడా పురస్కరించుకొని ప్రతి నెలా నిర్వహించే గో పూజా కార్యక్రమం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో జరిగింది. పురోహితులు రవిశర్మ వారి తనయుడు ఆధ్వర్యంలో భక్తుల గోత్ర నామాలతో శ్రీ కృష్ణుని యొక్క అభిషేకము, గోపూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు వేముల జయరాములు, కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆలయ కమిటి కార్యవర్గ సభ్యులు, భక్తులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించారు. గోపూజా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## డిసెంబర్ 5న గ్లోబల్ టీపీఓ అండ్ హెచ్ఆర్ సమ్మిట్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యార్థులకు నైపుణ్యత, ఉద్యోగాల కల్పన పై చర్చించేందుకు గ్లోబల్ టీపీఓ అండ్ హెచ్ఆర్ సమ్మిట్ - 2025ను హైదరాబాద్, గచ్చిబౌలి లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (ఎన్ఐటీహెచ్ఎం)లో డిసెంబర్ 5-6 ల్లో నిర్వహించనున్నట్లు టీపీఓ అధ్యక్షుడు ప్రొఫెసర్ జయరాం వెల్లడించారు. ఈ మేరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో గ్లోబల్ టీపీఓ అండ్ హెచ్ఆర్ సమ్మిట్ కి సంబంధించిన బ్రోచర్ ను టీపీఓ ప్రతినిధులతో కల్సి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమ్మిట్ లో 24 రాష్ట్రాల ప్రతినిధులు, హెచ్ ఆర్ లు, హాజరవుతారని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రతిభ, సాంకేతికత, పారిశ్రామిక, పర్యాటక అంశాలపై నిపుణులు సలహాలు, సూచనలు అందిస్తారని వివరించారు. మొదటి రోజు 5న పరస్పర బృంద చర్చలు, ముగింపు రోజు 6న అవార్డు ప్రధానోత్సవం జరగనుందని ప్రొఫెసర్ జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దేవి శ్రీ ప్రసాద్, టీపీఓ ఉపాధ్యక్షులు ప్రశాంత్, జనరల్ సెక్రటరీ సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు : దీపక్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని లంకల దీపక్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మంగళవారం బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి కేపిహెచ్బి 114 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో నామినేషన్ కార్యక్రమానికి వెళ్లి ముందుగా పూల దండ వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికలో భారతీయ జనతా పార్టీ విజయం ఖాయమని ఆ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రీతం రెడ్డి, సుధా రవి, వరలక్ష్మి, సులోచన, హుస్సేన్, ప్రేమ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హంతకులకు మద్దతు ఇవ్వడం సరికాదు



**వీ.హెచ్.పి. నేత పగుడాకుల బాలస్వామి**

హైదరాబాద్, మేజర్ న్యూస్:విధి నిర్వహణలో ఉన్న పోలీసును అత్యంత క్రూరంగా హత్య చేసిన సమయంలో స్పందించని మానవ హక్కులు.. ఉగ్రవాదులకు తగు రీతిలో జవాబు ఇచ్చినప్పుడు స్పందించడం అత్యంత దారుణం అని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి అన్నారు. నేర ప్రవృత్తులకు మరింత ప్రోత్సాహం లభించేలా మానవ హక్కులు మాట్లాడటం చూస్తుంటే.. హంతకులకు ఆయుధాలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు అవుతుందని ఎద్దేవా చేశారు. పోలీసుల ప్రాణాలకు విలువ లేదా అని మానవహక్కులను ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు పగుడాకుల బాలస్వామి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ నగరంలో ప్రమోద్ అనే కానిస్టేబుల్ ను అత్యంత ఘోరంగా హత్య చేసి, మరి కొంతమందిని చంపేందుకు ప్రయత్నం చేసిన రియాజ్ ఎన్కౌంటర్ పోలీసుల పనితీరుకు నిదర్శనం అని ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి, నిజామాబాద్ కమిషనర్ సాయి చైతన్య పనితీరుపై ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉగ్రవాద జాతికి సంబంధించిన రియాజ్ ఎన్కౌంటర్ పోలీసుల సమర్థతకు సాక్ష్యంగా నిలుస్తోందని తెలియజేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని రాజ్యాంగాన్ని ఉల్లంఘించే ఎంతటి జిహాదీ మూకలకైనా ఇదే రీతిలో జవాబు ఇవ్వాలని పోలీసు యంత్రాంగానికి బాలస్వామి సూచించారు. హత్యకు గురైన ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం బాసటగా నిలవాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన వెంబడే రియాజ్ ను ఎన్కౌంటర్ చేయాలని మొట్టమొదట విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు.

# నార్సింగి మున్సిపాలిటీ అవినీతి అక్రమాల కహానీ

- అవినీతి అక్రమాలు మేము పెంచి పోషిస్తాము,
- నకిలీ పత్రాలతో భవన నిర్మాణ అనుమతులు,
- ఇక్కడ జారీ చేయబడును ఇక్కడ అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులు చేస్తే ఇక్కడ తుంగలో తొక్కబడును
- ప్రభుత్వ జీతం తీసుకుంటూ విధుల పట్ల బాధ్యత మరిచిన కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నార్సింగి మున్సిపాలిటీలో అవినీతి , అక్రమాలు అన్ని కావు ఇక్కడి ప్రాంతం భూముల ధరలు ఆకాశాన్ని తాకుతాయి... ఇక్కడి భూముల ధరలను ఆసరాగా చేసుకుని భవన నిర్మాణ అనుమతుల సమయంలో భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడు తున్నారు. అందుకు ఒక ఉదాహరణ ఇటీవల జరిగిన ఏ.సి.బి. రైడ్...నర్సింగ్ మున్సిపాలిటి , బృందావన్ కాలనీ సర్వే నెంబర్ 149, ప్లాట్ నెంబర్ 11, బ్లాక్ సి./10 నకిలీ ధృవ పత్రాలతో భవన నిర్మాణ అనుమతులు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన అవినీతి అక్రమాలపై సెప్టెంబర్ 26 , 2025 నాడు ఫిర్యాదు చేయడం జరిగింది. అక్టోబర్ 13 వ తేదీన సూర్య దిన పత్రికలో వార్త కథనం ప్రచురించడం జరిగింది. మీడియాలో వార్త కథనాలు ప్రచు రించిన , ఫిర్యాదులు , వార్త కథనాలను సైతం తుంగలో తొక్కి అవినీతి, అక్రమాలకు పాల్పడు తున్నారు. భవన నిర్మాణ అనుమతులు రద్దు చేయ కుండా మౌనం పాట ిస్తున్నారు అంటే భవన నిర్మాణ అనుమతులు పొందిన బిల్డర్ కు , టౌన్ ప్లానింగ్ విభాగం , సిబ్బంది.. కమిషనర్ కుదుర్చుకున్న చీకటి ఒప్పందం విలువ ఎంత.. ప్రభుత్వ జీతం తీసు కుంటూ విధుల పట్ల బాధ్యత మరిచి అవినీతి,



అక్రమాలకు పాల్పడుతున్నాడు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 340/3, 340/4 ప్లాట్ నెంబర్ 7, 8.. ఓ నిర్మాణ సంస్థ ఐదు అంతస్తులకు అనుమతులు తీసుకున్నారు. నిర్మాణ అనుమతులు తీసుకున్న స్థలం కన్నా అదనపు స్థలంలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణంపై వ్రాత పూర్వకంగా సెప్టెంబర్ 26 వ తేదీ , 2025 న ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఫిర్యాదులపై స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి. ఒక వైపు రాష్ట్ర వ్యాప్తంగా ఏ.సి.బి. దాడులు జరుగుతున్న ఐ.డోంట్ కేర్ అంటూ అవినీతి, అక్రమాల్లో మునిగి తేలుతున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నా అధికారులపై.. ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో మరో కథనంతో మీ ముందుకు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఎడిగికొట్ల మాధురి, కట్టుల మార్కండయ్యలు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని మంగళవారం శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద చెక్కును పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహాలు కార్పొరేట్ వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, రఘు గౌడ్, చోటు, యాదగిరి, సురేష్, విజయ్, రవి, లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సదర్ సంబురాలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మనసురాబాద్ డివిజన్ కేంద్రంలో చౌరస్తా వద్ద అఖిలభారత యాదవ్ సదరు సమ్మేళనం ఆధ్వర్యంలో, సాయి నగర్ కాలనీలో బొల్లు మల్లేష్ యాదవ్, కిషోర్ ఆధ్వర్యంలో సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో యాదవుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి : రాచకొండ సి పి సుధీర్ బాబు







హయత్ నగర్, మేజర్ న్యూస్: పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని రాచకొండ సి పి సుధీర్ బాబు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని అంబర్పేట్ కార్ హెడ్ క్వార్టర్ లో ఆయన డిసిపిలతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్ర వాదుల చేతులలో అమరవీరులైన 16 పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులను సత్కరించి, వారి యొక్క మంచి, చెడులను తెలుసుకొని మేము ఉన్నామని భరోసా ఇచ్చారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు..

అంబర్పేట్ కార్ హెడ్ క్వార్టర్ లో అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ నుండి వందలాది పోలీస్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -1 శ్రీనివాస్, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరులకు నివాళులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో సిఐ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిఐ సంతోష్, ఎస్సైలు వెంకట్ రెడ్డి, అరుణ్, రాజేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో బస్తి దవాఖానను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కేసీఆర్‌పై కోపంతో కేసీఆర్ కిట్‌లు తీసేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లిలో బస్తీ దవాఖానను హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయి, వైద్య పరికరాలు పనితీరు, వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జీతాలు అందుతున్నాయా అని సిబ్బందిని అడగడంతో.. నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని తమ కష్టాలను హరీశ్ రావుతో చెప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ బస్తీ దవాఖానలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదని చెప్పారు. గ్రీన్ చానల్ మాటలకే పరిమితమయిందని విమర్శించారు. బిల్లులను పెండింగ్ పెట్టడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.బస్తీ ప్రజలకు తమ గడప దగ్గరే వైద్యం అందించాలనే ఉద్దేశంతో.. నాడు కేసీఆర్ గారు రాష్ట్రం మొత్తంలో 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. వాటిలో 110 రకాల మందులను, 134 రకాల టెస్టులను ఉచితంగా చేసేవారు. కానీ 22 నెలల కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానాలకే సుస్తీ పట్టుకున్నది. లింగంపల్లి లో ఉన్న బస్తీ దవాఖాన సిబ్బంది తమకు 5-6 నెలల నుండి జీతాలు రావడం లేదని బాధపడుతున్నారు. నిత్యావసరమైన మందులు కూడా అందుబాటులో లేవు. రేవంత్ ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది ఒకటి.అని హరీష్ రావు విమర్శించారు.

# జూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## ఇంటింటి ప్రచారంలో మంత్రి సీతక్క, బాబా ఫసియుద్దీన్





బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని బోరబండ బస్‌స్టాప్, వినాయకరావు నగర్ ఏరియాలో మంత్రి సీతక్క, దనసారి అనసూయ, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, జూబ్లిహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, చైర్మన్‌లు శోభారాణి, ముప్వ విజయ్ బాబు, కార్పొరేటర్ మస్తఫా, బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెల్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. ఉప ఎన్నికల్లోకాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళానేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌కు దిపావళి శుభాకాంక్షలు : డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను నార్సింగ్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి

# ఘనంగా దీపావళి వేడుకలు

- ఖండాంతరాలు దాటిన -వెలుగుతున్న తెలుగు సంస్కృతి
-ఆకట్టుకున్న సంగీత విభావరి -సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా సత్కరించిన నిర్వాహకులు





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఖండాంతరాలు దాటిన తెలుగు సంస్కృతి సాంప్రదాయం వెల్లివిరుస్తోంది. శ్వేత సౌధం అమెరికా దేశంలో ఫ్లోరిడా రాష్ట్రంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ ఓర్లాండో లో దీపావళి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ తెలుగు వారి కీర్తి ప్రతిష్టలు ఖండంతరాలు దాటినప్పటికీ కొనసాగుతున్నాయని ఇక్కడ స్థిరపడిన వారితో పాటు అమెరికా దేశానికి చదువు ఉద్యోగం కోసం వచ్చిన తెలుగువారిని ప్రోత్సహించేందుకు దసరా, దీపావళి, ఉగాది లాంటి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతం నుండి వెళ్లిన జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ ను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తెలుగు సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. చిన్నపిల్లల నుండి మొదలు వృద్ధుల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## మైత్రి 2025’ గ్లోబల్ ఆర్ట్, సంస్కృతులతో విద్యార్థుల్లో కొత్త స్ఫూర్తి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : నగరంలోని విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంస్కృతిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ప్రీమియా అకాడమీ ఇటీవల “మైత్రి 2025” పేరుతో ఆర్ట్, లిటరరీ, కల్చరల్ ఫియస్టాను ఘనంగా నిర్వహించింది. “ఒక్కొక్క అడుగుతో భవిష్యత్తుకు బాటలు” అనే థీమ్‌తో జరిగిన ఈ వేడుకల్లో నగరంలోని వివిధ పాఠశాలల నుంచి 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.కళలు, సాహిత్యం, నృత్యం, థియేటర్ వంటి రంగాల్లో తమ ప్రతిభను చాటేందుకు ఈ ఉత్సవం ఒక అద్భుతమైన వేదికగా నిలిచింది. మొత్తం 20 రకాల పోటీలు నిర్వహించగా, ‘టేల్స్ ఎక్రాస్ బోర్డర్స్’, ‘ఐకాన్స్ ఇన్ ది స్పాట్‌లైట్’, ‘ఫెస్టివ్ ఫుట్‌స్టెప్స్’, ‘గ్లోబల్ బీట్స్, మీనింగ్‌ఫుల్ మూవ్స్’ వంటి అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రపంచ దేశాల సంస్కృతులను ప్రతిబింబిస్తూ, ప్రీమియా ప్రాంగణాన్ని ఒక చిన్న ‘ప్రపంచ గ్రామంగా’ మార్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్నేహం, సృజనాత్మకత, భిన్న సంస్కృతుల పట్ల గౌరవ భావనను పెంపొందించింది. ఈ వేడుకకు ప్రముఖ నటి, ఫ్యాషన్ డిజైనర్ శ్రీమతి సిమ్రత్ కౌర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఫైన్ ఆర్ట్స్‌లో గోల్డ్ మెడల్ విజేతగా, ‘లైఫ్ ఆఫ్ పై’ వంటి హాలీవుడ్ చిత్రాలకు వీఎఫ్ఎక్స్ ఆర్టిస్టుగా చేసిన తన అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. “ఈ మైత్రి 2025లో విద్యార్థుల్లో కనిపించిన ఉత్సాహం అద్భుతం. వివిధ సంస్కృతులను అంగీకరిస్తూ, భవిష్యత్తును కళారూపాల్లో ప్రతిబింబించడం గర్వకారణం,” అన్నారు శ్రీమతి సిమ్రత్ కౌర్. ప్రీమియా అకాడమీ ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ సింధూరి రెడ్డి మాట్లాడుతూ, “మైత్రి 2025 మా అకాడమీ దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తుంది. ఇక్కడ భవిష్యత్తు విద్యార్థులను మాత్రమే కాదు, ప్రపంచ పౌరులను తయారు చేస్తున్నాం. స్నేహం, సహకారం, ఐక్యత ఇవే మా మిషన్‌కు మూల సూత్రాలు,” అని పేర్కొన్నారు.ఈ వేడుక ఘనవిజయం సాధించడంతో ప్రీమియా అకాడమీ విద్యా, సాంస్కృతిక రంగాల్లో సమన్వయ వేదికగా నిలిచింది. రాబోయే సంవత్సరాల్లో ఈ ఉత్సవాన్ని అంతర్జాతీయ స్థాయికి విస్తరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

# అమావాస్య అన్నప్రసాద వితరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం నాగుల చౌరస్తాలో శ్రీ వాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వికరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ప్రతి అమావాస్యకి అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో నాగోల్ ఆర్యవైశ్య సంఘం ఫౌండర్, అధ్యక్షుడు జోగిని అశోక్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి సాయి గణేష్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం పిర్జాదిగూడలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న మేడ్చల్ అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్జున్ మరియు కుటుంబ సభ్యులు.

## సెంట్రల్ జోన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన నిందితులకు జరిమానా విధించిన నాంపల్లి మెజిస్ట్రేట్ కోర్టు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిమీద నగర ట్రాఫిక్ పోలీసు విభాగం అధికారులు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. ఈ నేపథ్యంలో ఈనెల 18వ తేదిన గాంధీనగర్, అబిడ్స్,చిక్కడపల్లి,సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 212 మంది నిందితులు విచారణకు హాజరు అయ్యారు. వీరందరిని నాంపల్లి కోర్టులో హాజరు పర్చుగా, నాంపల్లి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు,187 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.3,100ల చొప్పున జరిమానా విధించగా,మరో 25 మందికి జైలు శిక్షతోపాటు రూ.99,900లను జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ సెంట్రల్ జోన్ ఏ.సి.పి. తెలిపారు. పట్టుబడిన నిందితులకు మొత్తం రూ.6,79,600ల జరిమానాను కోర్టుద్వారా విధించడం జరిగిందని ఏ.సి.పి. తెలిపారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసుల్లో మొత్తం 147 మంది నిందితులు కోర్టుకు హాజరయ్యారని, వీరిలో ప్రతి ఒక్కరికి కోర్టు రూ.1,100ల చొప్పున జరిమానానను విధించబడిందని, మొత్తం రూ.1,61,700ల జరిమానా విధించబడిందన్నారు. మైనర్ డ్రైవింగ్ కేసుల్లోకూడా ఏడుగురు నిందితులను తమ పోలీసులు పట్టుకుని,వారిని కోర్టులో హాజరు పర్చుగా,ప్రతి ఒక్కరికి రూ.2,100ల చొప్పున జరిమానాను విధించడబడిందని,వీరినుంచి మొత్తం రూ.14,700ల జరిమానాను కోర్టు విధించడం జరిగిందని ట్రాఫిక్ ఏ.సి.పి. పేర్కొన్నారు. తమ పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకోసం ఈ చర్యలు చేపట్టడంవల్లనే,కొంతమేరకు రోడ్డు ప్రమాదాల నివారించేందుకు తగిన వీలుకలుగుతుందని, ఏవరైతే ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తారో,వారిమీదమాత్రం ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని,తరచుగా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే,వారిమీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.



## గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ















